# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక

# సూర్య



www.suryaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

గురువారం 11 ఏప్రిల్ ,2024,పేజీలు 08


## కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా

**ఆదిలాబాద్ ,ఎప్రిల్ 10 సూర్య మేజర్ న్యూస్**

రానున్న లోక్ సభ ఎన్నికల సందర్భంగా స్థానిక టిటిడిసి లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని బుదవారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా పరిశీలించారు. ఓట్ల లెక్కింపు, ఎన్నికల సామగ్రి పంపిణీ, పోలింగ్ ముగిసిన అనంతరం ఈవిఎం లను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్, మీడియా సెంటర్ ఏర్పాటు వసతులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. రవాణా, పార్కింగ్ సదుపాయాలతో



పాటు భద్రతా పరమైన అంశాలను నిశితంగా పరిశీలించి అన్ని ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వినోద్ కుమార్, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### వరి ధాన్యం కొనుగోలు

## ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 10 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ఇతర శాఖల కార్యదర్శులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో





వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, పాఠశాలల మరమ్మతులు, త్రాగునీటి సరఫరా, వేసవి ఉష్ణోగ్రతలలో తీసుకోవలసిన జాగ్రత్తలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

తరువాయి... 3లో

## ప్రయాణం చేయాలి అంటే ప్రయాస పడాల్సిందే

**- పెంచికల్పేట్ నుండి బెజ్జుర్ వెళ్లే రహదారిలో గుంతలతో ప్రయాణికులకు ఇబ్బందులు**





**పెంచికల్పేట్ ,ఎప్రిల్ 10 సూర్య మేజర్ న్యూస్**

పెంచికల్పేట్ మండలం నుండి బెజ్జురు వెళ్లే రహదారిలో సలుగుపల్లి వరకు ప్రధాన రహదారి పై అధిక గుంతలు పడటంతో ప్రయాణికులు వాహనాలు స్కిడ్ అయ్యి కింద పడుతున్నారు. అలాగే వాహనాలు పాడావుతున్నాయని ప్రయాణికులు ఆందోళనా చెందుతున్నరు. అధికారులు, ప్రజా ప్రతినిధులు వెంటనే చొరవ తీసుకొని రోడ్డుని మరమ్మత్తులు కాకుండా నూతన రోడున్డ మొత్తం వేయాలని కోరుతున్నారు. ఈ రహదారి గుండా ప్రయాణికులు తీవ్ర స్థాయి ఇబ్బందులకు గురువుతున్నారు. ప్రజల ,ప్రయాణికులు పడుతున్న అవస్థలను దూరం చేయాలని కోరుచున్నారు.

### వేసవిలో నిరంతర

## త్రాగునీటి సరఫరాకు చర్యలు

**- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**



**మంచిర్యాల ప్రతినిధి,ఏప్రిల్10, సూర్య మేజర్ న్యూస్ :**

వేసవిలో ప్రతి ఇంటికి నిరంతరంగా త్రాగునీరు సరఫరా చేసేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం మంచిర్యాల పట్టణంలోని గోసేవ మండల్ కాలనీలో ఇంటింటికి తిరుగుతూ త్రాగునీటి సరఫరా నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి వేసవికాలం పూర్తయ్యే వరకు త్రాగునీరు సరఫరా చేసేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు, మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి నిరంతరంగా నీరు సరఫరా చేసేందుకు కార్యచరణ ప్రకారం చర్యలు చేపడుతున్నామని, నీటి సరఫరాలో సమస్యలు తలెత్తినట్లయితే త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు కృషి చేస్తున్నారని తెలిపారు. గ్రామపంచాయతీలలో ఓ. హెచ్. ఎస్. ఆర్. ట్యాంకులు, పవర్బోర్స్ పాయింట్ల ద్వారా సరిపడా నీటిని అందించడంతో పాటు మిషన్ భగీరథ, బోర్వెల్ ద్వారా నీటిని సరఫరా చేయలేని ప్రాంతాలను గుర్తించి ప్రత్యామ్నాయ మార్గాలు, నీటి ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పైప్లైన్ల లీకేజీ సమస్యలు, బోర్వెల్ మరమ్మత్తులను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించి నీటి సరఫరాను పునఃరుద్ధరించేలా త్వరితగతిన పనులు చేపట్టాలని తెలిపారు. వేసవి ఉష్ణోగ్రత అధికం అవుతున్న నేపథ్యంలో ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వచ్చే 3 నెలలు ప్రతి ఇంటికి త్రాగునీరు అందించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్, డి.ఈ., సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎండాకాలం నేపథ్యంలో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలి

**- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి**

**నిర్మల్ ప్రతినిధి,10ఏప్రిల్,సూర్య మేజర్ న్యూస్**

ఎండాకాలం నేపథ్యంలో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి అన్నారు. హైదారాబాద్ నుంచి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లతో ఆమె తాగునీరు సమస్యల పరిష్కారం, వరి ధాన్యం కొనుగోలు, అమ్మ ఆదర్శ పాఠశాలలలో పనులు వంటి అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి సమస్యలు కలగకుండా అన్ని చర్యలు చేపట్టామని, రానున్న రోజుల్లో



ఎలాంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశించారు. సమస్యలు ఏర్పడితే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని అన్నారు. నీటి సమస్యలు పరిష్కరించేందుకు ఎమర్జెన్సీ బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాల్లో వందశాతం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే అన్ని జిల్లాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని వసతులు కల్పించాలని సూచించారు. ఆకస్మికంగా వర్షాలు కురుస్తున్నందున ధాన్యం తడిసిపోకుండ ఉండేందుకు టార్పలిన్ కవర్లను రైతులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రైతులకు తగినన్ని గన్ని, టార్పాలిన్ లను అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. అమ్మా ఆదర్శ పాఠశాలలలో అత్యవసర పనులకు సంబంధించిన అంచనా వ్యయాలను సిద్ధం చేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. అన్ని బడుల్లో ఆదర్శ అమ్మ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేసి బ్యాంకు ఖాతాలను తెరవాలని ఆదేశించారు. అత్యవసర పనుల్లో భాగంగా బడుల్లో విద్యుత్ సౌకర్యాలు, మరుగుదొడ్డి సౌకర్యాలు, విద్యుత్ వంటి రకాల పనులు చేపట్టాలని సూచించారు.

తరువాయి 7లో

సూర్య www.suryaa.com
గురువారం 11 ఏప్రిల్ 2024

# రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా

**ఆదిలాబాద్ ఏప్రిల్ 10 సూర్య మేజర్ న్యూస్**
ముస్లింలు రంజాన్ మాసంలో కఠోర ఉపవాస దీక్షలు ముగించుకొని,గురువారం రంజాన్ పండుగ జరుపుకుంటున్న సందర్భంగా జిల్లా పాలనాధికారి రాజర్షి షా జిల్లా వ్యాప్తంగా ముస్లిమ్ సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.పవిత్ర మాసమైన రంజాన్ లో నెల రోజుల పాటు అత్యంత భక్తి శ్రద్ధలతో కఠోర ఉపవాస దీక్షలు చేపట్టి అల్లాను



ప్రార్థించి ఆధ్యాత్మిక జీవనం కొనసాగించారని తెలిపారు.నెలవంక తో రంజాన్ దీక్షలు ప్రారంభమై మళ్ళీ నెల వంకతో రంజాన్ పండుగ ను జరుపుకుంటారని, ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లాలోని ముస్లిమ్ సోదరులు, సోదరీమణులు ఆనందోత్సవలతో, భక్తి శ్రద్ధలతో పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆ అల్లా యొక్క దీవెనలు ఎప్పుడూ మీ పై ఉండాలని ఆకాక్షించారు.

# డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి
## - ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్





**ఆదిలాబాద్ ఏప్రిల్ 10 సూర్య మేజర్ న్యూస్**
రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ కలలు కన్న ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని సాలేవాడ(కె) గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదన్నారు.నేడు తాను ఎమ్మెల్యే కావడానికి అంబేద్కర్ పెట్టిన భిక్ష అని పేర్కొన్నారు. ఆ మహనీయుడి సిద్ధాంతాలను, ఆలోచనలను నిత్య జీవితంలో పాటించినప్పుడే అదే ఆ మహనీయుకి మన మిచ్చే బహుమానమని అన్నారు.ప్రతి ఒక్కరూ ఉన్నత చదువులు చదువుకోవాలన్నారు.ఉన్నత చదువులు చదవాలనే వారికీ తనవంతుగా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఆ మహనీయుడి బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యేకు మహిళ సంఘం ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,దళిత, బహుజన సంఘాల నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ భగవాన్ కుటుంబానికి ఆర్థిక సాయం

**బెల్లంపల్లి, ఏప్రిల్ 10, సూర్య మేజర్ న్యూస్:**
బెల్లంపల్లి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం బెల్లంపల్లి కాల్ టెక్స్ కు చెందిన ఆటో డ్రైవర్ భగవాన్ సింగ్ ఇటీవల గుండెపోటుతో మరణించారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బెల్లంపల్లి ఆటో యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ముబీన్ మరియు ఆటో డ్రైవర్లు పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ బెల్లంపల్లి ఆటో యూనియన్ అధ్యక్షుడు కట్ట రామ్ కుమార్ ఆదేశాల మేరకు వారి 11 రోజుల కార్యక్రమానికి ఆటో యూనియన్ ద్వారా 5వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆటో యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ముబీన్ మరియు ఆటో డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.



## బెల్లంపల్లిలో వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

**బెల్లంపల్లి టౌన్, ఏప్రిల్ 10 సూర్య మేజర్ న్యూస్,**
బెల్లంపల్లిలో,ఒకవైపు ప్రజలు నీటి కోసం అల్లాడుతుండగా మరో వైపు మిషన్ భగీరథ పైపు లైన్ లీకేజీ అయి నీరు వృథాగా పోతోంది. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం, బెల్లంపల్లి బస్తీలోని, 19 వార్డ్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఏరియాలో మిషన్ భగీరథ పైపు లైన్ లీకేజీ అయి నీరు సరఫరా అయిన రోజు గంటకు పైగా నీరంతా వృధా అవుతుంది. ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. నీరు లీకేజీకాకుండా చూడాలని పిల్లలు ముసలి వాళ్ళు వాహనదారులు జారిపడే ప్రమాదం ఉందని, త్వరగా ఈ సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.



# డబ్బు, ధనం ముఖ్యం కాదు సేవే ముఖ్యం
## - బెల్లంపల్లి ఏ సీ పీ ఏ.రవికుమార్



**బెల్లంపల్లి, ఏప్రిల్ 10, సూర్య మేజర్ న్యూస్:**
డబ్బు, ధనం ముఖ్యం కాదని తమకు ఉన్నంతలో ఎంతో కొంత సేవ చేయడం ప్రతి ఒక్కరు కర్తవ్యంగా భావించాలని బెల్లంపల్లి ఏసీపీ ఏ.రవికుమార్ పిలుపు నిచ్చారు. అమ్మఒడి ఎన్ జీ వో అన్నదాన బెల్లంపల్లి ప్రాజెక్ట్ నాలుగవ వార్షికోత్సవానికి ఏసీపీ ముఖ్యఅతిథిగా హాజరై పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్కులు, పెన్నులు పంపిణీ చేశారు. బెల్లంపల్లి పట్టణంలో ఆకలితో అలమటిస్తున్న కూలీలకు, ఒక్క పూట కూడా తిండి దొరకని వారికోసం అమ్మ ఒడి స్వచ్ఛంద సేవా సంస్థ నాలుగేళ్లుగా అన్నదానం చేసి నిరుపేదల ఆకలి తీర్చడం గొప్ప విషయమన్నారు. అమ్మ ఒడి స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు అమోఘమైనవని ఇందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామనని సీపీ పీ పేర్కొన్నారు. అమ్మ ఒడి స్వచ్ఛంద సేవా వ్యవస్థాపకుడు అజ్మీర మోహన్ తమ సంస్థ ద్వారా ఎంతో మంది నిరుపేదలకు అనేక సేవాకార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఒడి స్వచ్ఛంద సేవా సంస్థ అన్నదాన బెల్లంపల్లి బ్రాంచ్ మేనేజర్ హనుమండ్ల మధుకర్, రిటైర్డ్ హెడ్ మాస్టర్ ఎం.రమేష్, సభ్యులు లెంకల శ్రావణ్, రంగ సురేష్, ఎం డీ రెహానా, జంజర్ల దినేష్, హనుమాండ్ల పోచయ్య, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నిండు గర్భిణి మృతి

**సిరికొండ ,ఏప్రిల్ 10, సూర్య మేజర్ న్యూస్**
రక్తహీనతతో బాధపడుతూ ఓ నిండు గర్భిణి మృతి చెందిన ఘటన పొన్న ఎక్స్ రోడ్ లో చోటుచేసుకుంది. బంధువుల తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పొన్న ఎక్స్ రోడ్ కి చెందిన పెందుర్ విమల బాయి (25) మంగళవారం రక్తహీనతతో బాధపడుతూ విరోచనాలు ఎక్కువ కావడంతో సమీపంలోని ఇచ్చోడ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం ఆదిలాబాద్ రిమ్స్ కు తరలించాలని సూచించారు. ఈమేరకు వెంటనే 108 అంబులెన్స్ లో ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.



విమల బాయి ( ఫైల్ ఫోటో )

## నిరుద్యోగ అభ్యర్థులకు ఉచిత శిక్షణ
### - జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి సజీవన్

**ఆసిఫాబాద్ ప్రతినిధి 10 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**
జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గ్రూప్స్ 1, 2, 3, 4, ఎస్. ఎస్. సి., ఆర్. ఆర్. బి., బ్యాంకింగ్, ఎస్. ఐ., కానిస్టేబుల్, తదితర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల కొరకు స్పెషల్ ఫౌండేషన్ కోర్స్ ద్వారా 3 నెలల ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి సజీవన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 16వ తేదీ వరకు కాగజ్ నగర్ పట్టణంలోని సాయి తేజ డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు ఇవ్వడం జరుగుతుందని, అభ్యర్థులకు డిగ్రీలో వచ్చిన మార్కుల ఆధారంగా సీట్లు కేటాయించడం జరుగుతుందని, ఎంపికైన అభ్యర్థులకు రెసిడెన్షియల్ వసతితో కూడిన శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అర్హత గల అభ్యర్థులు కుల, ఆదాయ, విద్యార్హత, ఆధార్ కార్డు నకలు ప్రతులతో పాటు 2 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో స్పాట్ అడ్మిషన్లకు హాజరుకావాలని తెలిపారు. ఇతర వివరాలకు 9985274060, 8247299217 నెంబర్లలో సంప్రదించవచ్చని, ఈ అవకాశాన్ని ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

సూర్య
www.suryaa.com



# కాంగ్రెస్ పార్టీ మాదిగల ద్రోహి

**- ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు అరెల్లి మల్లేష్ మాదిగ - ఇచ్చోడ ఓల్డ్ బస్టాండ్ చౌరస్తాలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం - 70 లక్షలకు పైగా జనాభా ఉన్న మాదిగలకు ఒక్క పార్లమెంట్ స్థానం ఇవ్వదా..?**

**అదిలాబాద్ ఎప్రిల్ 10 సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ పార్టీ మాదిగల ద్రోహి అని ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు అరెల్లి మల్లేష్ మాదిగ ఆరోపించారు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు. సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను ఇచ్చోడ పాత బస్టాండ్ చౌరస్తాలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ. మాదిగల ప్రోద్బలంతోనే రాజకీయంగా ఎదిగానని ప్రగల్బాలు పలికిన రేవంత్ రెడ్డి, నీకు అండగా ఉన్న మాదిగ జాతిని రాజకీయంగా అణచివేయాలని చూడడం న్యాయమా అని ప్రశ్నించారు. 17 పార్లమెంట్ స్థానాల్లో 4% లేని రెడ్లకు 6 స్థానాలు కేటాయించుకొని 50%కి పైగా ఉన్న బీసీలకు 2 స్థానాలు, 12% పైగా ఉన్న మాదిగలకు స్థానమే లేకుండా చేయడం ద్రోహం కాదా అని మండి పడ్డారు. ముఖ్యమంత్రి సీటును కాపాడుకోవడం కోసం మాలలతో కుమ్మక్కై రేవంత్ రెడ్డి నమ్మిన మాదిగల్ని నట్టేట ముంచారని ఆరోపించారు. తెలంగాణలో 12 శాతానికి పైగా ఉన్న మాదిగలకు పార్లమెంట్ స్థానాల్లో అవకాశం కల్పించకుండా కాంగ్రెస్ తీరని ద్రోహం చేసిందని, తన ముఖ్యమంత్రి సీటును కాపాడుకోవడం కోసం మాలలతో కుమ్మక్కై రేవంత్ రెడ్డి నమ్మిన మాదిగల్ని నట్టేట ముంచారన్నారు. పార్లమెంట్ సీట్లలో తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీలకు మూడు సీట్లు ఉంటే, రాష్ట్రంలోనే అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఒక్క సీటు కూడా ఇవ్వకుండా రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ద్రోహం చేసిందని మండిపడ్డారు. దళితుల్లో 20% గల మాలలకు రెండు సీట్లు కేటాయించి, ఊరుకొక్కరు లేని బైండ్ల కులానికి ఒక సీటు ఇచ్చిన రేవంత్ రెడ్డి, దళితుల్లో 75% గల మాదిగలకు ఒక్క సీటు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ లో మల్లు కుటుంబానికి, గడ్డం వివేక్ కుటుంబానికి ఉన్న విలువ మాదిగ జాతికి లేదని, అందుకు కేటాయించిన స్థానాలే సాక్ష్యమని అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానానికి స్థానికేతరుడై ఉన్నా, స్వయంగా డిప్యూటీ సీఎం సోదరుడైనా, తాను కేబినెట్ హెూదాతో ఢిల్లీలో తెలంగాణ ప్రత్యేక ప్రతినిధిగా నియమించబడి ఉన్నా కూడా మల్లు రవి గారికే అట్టి స్థానాన్ని కేటాయించడం, అదే విధంగా పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో రెండు నియోజకవర్గాల నుండి ఒకే కుటుంబం నుంచి గడ్డం వివేక్, గడ్డం వినోద్‌లు చెన్నూరు, బెల్లంపల్లి నుంచి ఎమ్మెల్యేలుగా ఉన్నా, మల్లి ఆ పార్లమెంట్ స్థానాన్ని వారి కుటుంబానికే ఇప్పించుకోవడం, వరంగల్



లో మాదిగలను రాజకీయంగా అడుగడుగునా అనిచివేసిన రాజకీయ అవకాశవాధి, ఊరికి ఒక్కరు లేని బైండ్ల కులానికి చెందిన శ్రీహరికి ఇవ్వడం చూస్తుంటే అది అర్ధం అవుతుందని గుర్తుచేశారు. తెలంగాణలో నాలుగు శాతం జనాభా కలిగిన తమ రెడ్డి కులానికి ఆరు సీట్లను కేటాయించుకున్న రేవంత్ రెడ్డి, 12 శాతం జనాభా గల మాదిగలకు స్థానమే లేకుండా చేయడం, 50% జనాభా కలిగిన బీసీలకు 2 స్థానాలే కేటాయించి ద్రోహం చేశాడని, కాంగ్రెస్ ముమ్మాటికీ ప్రజా ప్రభుత్వం కాదు, రెడ్ల, మాలల ప్రభుత్వమేనని అన్నారు. మాదిగల మద్దతుతోనే నేను ఈ స్థాయికి ఎదిగిన అని, నాసొంత కులం నన్ను పట్టించుకోకపోయినా మాదిగలు మాత్రం నా ప్రతి ఎదుగుదలలో వెన్నంట ఉన్నరని అనేక వేదికల మీద మాట్లాడిన రేవంత్ రెడ్డి ఇప్పుడు మాదిగలకు అవకాశాలను ఇవ్వకుండా అవమాన పరుస్తూ నమ్మకద్రోహానికి పాల్పడ్డాడని అన్నారు. నాగర్ కర్నూల్, పెద్దపల్లి, వరంగల్ స్థానాల్లో కాంగ్రెస్ లో దశాబ్దాల తరబడి కాంగ్రెస్ కు సేవ చేస్తూ టికెట్ ఆశించిన మాదిగ నేతల రాజకీయ ఎదుగుదలను సమాధి చేశారని మండిపడ్డారు. మాదిగలకు ద్రోహం చేసిన పార్టీలన్నీ కాలగర్భంలో కలిసిపోయాయని ఇదే ధోరణిని అవలంబిస్తే కాంగ్రెస్ పార్టీకి కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ తమ నిర్ణయాన్ని ఉపసంహరించుకొని రెండు పార్లమెంట్ స్థానాలను మాదిగలకే కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రచారాలు కాదు, ఆచరణలో కాంగ్రెస్ నైజాన్ని, మన వర్గాలకు చేస్తున్న ద్రోహాన్ని గ్రహించి ప్రజలు కాంగ్రెస్ కు తగిన రీతిలో గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అరెల్లి మల్లేష్ మాదిగ, ఎం ఎస్ పి బోత్ నియోజవర్గ ఇన్చార్జి దుబ్బాక సుభాష్ మాదిగ సిరిసిల్ల భూమయ్య మాదిగ మచ్చ గంగయ్య, కల్లేపల్లి రాజు, గోటిముఖేలే మధుకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చిట్టీ రవి మాదిగ, రాజు మాదిగ కసిపాక విష్ణు మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు పసుల శ్రీకాంత్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## న్యూ వెల్మల్‌లో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**సోన్, ఏప్రిల్ 10 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని న్యూ వెల్మల్ గ్రామంలో గల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 14న వచ్చే అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని బుధవారం న్యూ వెల్మల్ గ్రామంలో గల జెడ్ పి ఎస్ ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు, శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అంబేద్కర్ జీవిత చరిత్ర పై వ్యాసరచన రాయడానికి, విద్యార్థులు అధిక సంఖ్యలో వ్యాసరచన పోటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యూ వెల్మల్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు రవి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గురించి తెలిసి ఉండాలని



సూచించారు. వ్యాసరచన పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు అంబేద్కర్ జయంతి రోజున బహుమతి ప్రధానం ఉంటుందని



అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి ఎస్ ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాలం విద్యాసాగర్, శ్రీ సాయి విద్యానికేతన్ ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీ నరసయ్య, అంబేద్కర్ యువజన సంఘ అధ్యక్షులు కొండ రవి, జూనియర్ లెక్చరర్ సాయికుమార్, బొండ భోజన్న, ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, లింగారెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, జిల్లాలలో కేటాయించిన మేరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల మేరకు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, వేసవి దృష్ట్యా రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలలో సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోగా జిల్లాలలోని ప్రభుత్వ పాఠశాలలలో అమ్మ ఆదర్శ కమిటీ ఆధ్వర్యంలో మరమ్మత్తు పనులు పూర్తి చేసే విధంగా అధికారులు దృష్టి సారించాలని ఆదేశించారు. వేసవి పూర్తి అయ్యే వరకు ప్రతి ఇంటికి త్రాగునీరు అందించే విధంగా కార్యచరణ రూపొందించి ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలని తెలిపారు. వేసవి ఉష్ణోగ్రతలు అధికం అవుతున్న నేపథ్యంలో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తీసుకోవలసిన చర్యలు, వడదెబ్బ బాధితులు పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించే విధంగా విస్తృతస్థాయి చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన మందులను అందుబాటులో ఉండేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మారుమూల ప్రాంతాలకు మిషన్ భగీరథ పథకం ద్వారా నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, నీటిని సరఫరా చేయలేని ప్రాంతాలను గుర్తించి ప్రత్యామ్నాయ మార్గాలు, ట్యాంకర్ల ద్వారా నీటిని అందించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మే నెలలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉండే ప్రాంతాలను గుర్తించడం జరిగిందని, ఆ ప్రాంతాలలో వ్యవసాయ బావులు, బోర్ వెల్ లను గుర్తించి త్రాగునీరు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని, జిల్లాలోని కేస్లాగూడ లో గల పంప్ హౌస్ లో అన్ని మోటార్లు పనిచేసేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా సింథటిక్ ట్యాంకుల ద్వారా నీటిని నిల్వ చేసి పంపిణీకి చేసేందుకు చర్యలు చేపట్టడంతో పాటు మున్సిపాలిటీలలో త్రాగునీటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. దినపత్రికలలో త్రాగునీటిపై వచ్చే కథనాలపై వెంటనే స్పందించి పరిష్కారం దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నామని, అన్ని కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, షామియానా, ఓ. ఆర్. ఎస్. ప్యాకెట్ల సౌకర్యాలు కల్పించడంతో పాటు టార్పాలిన్లు, గన్ని సంచులను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో



భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో మరమ్మత్తుల పనులను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇంజనీరింగ్ అధికారులు అవసరమైన పనులను గుర్తించడం జరిగిందని, ఆ మేరకు పనులు చేపట్టే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. వేసవి ఉష్ణోగ్రత దృష్ట్యా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వడదెబ్బకు గురి కాకుండా ప్రజలు తీసుకోవలసిన చర్యలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను ఉంచడం జరుగుతుందని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశాలలో ఉపాధి కూలీలకు పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరుగుతుందని, ఉష్ణోగ్రత తక్కువగా ఉన్న ఉదయం సమయంలో పనులు చేసుకునేలా వివరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ నరసింహారావు, ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్ భుజంగరావు, జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి సుధాకర్ నాయక్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com

గురువారం 11 ఏప్రిల్ 2024

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగం ప్రతి ఒక్కరి బాధ్యత

## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే





**ఆసిఫాబాద్ ప్రతినిధి 10 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రోజ్ గార్డెన్స్ లో పోలీస్, పరిపాలన శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓటరు అవగాహన సదస్సుకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఎస్. పి. సురేష్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, డి.ఎస్.పి. సదయ్య, తహసిల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగం చాలా ముఖ్యమని, రాజ్యాంగం పౌరులకు కల్పించిన విలువైన హక్కు "ఓటు" అని అన్నారు. ఎన్నికలలో వయసు అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకొని సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలని అన్నారు. ఎన్నికల కార్యచరణలో భాగంగా ఏప్రిల్ 18న గెజిట్ నోటిఫికేషన్ విడుదల, 25వ తేదీ వరకు నామినేషన్లు దాఖలు, 26న నామినేషన్ల పరిశీలిన, 29న నామినేషన్ల ఉపసంరహణ, మే 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ జరుగుతుందని, జూన్ 6వ తేదీన ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని, అప్పటి వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని తెలిపారు. జిల్లాలో 001-సిర్పూర్ లో 320 పోలింగ్ కేంద్రాలు, 005-ఆసిఫాబాద్ లో 356 పోలింగ్ కేంద్రాలు ఉండగా సహాయక పోలింగ్ కేంద్రాలతో మొత్తంగా 676 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, విద్యుత్ సరఫరా, ర్యాంప్ లతో పాటు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. సమాజంలో మార్పు ఓటు హక్కు ద్వారా సాధ్యపడుతుందని, భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఎన్నికల నిర్వహణ కొరకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఓటర్ హెల్ప్ లైన్, ఆన్ లైన్ లో ఎన్నికల సంఘం వెబ్ సైట్ల ద్వారా ఓటరు జాబితాలో వివరాలు సరి చూసుకోవచ్చని తెలిపారు. 18 సం.ల వయసు గల ప్రతి ఒక్కరూ ఈ నెల 15వ తేదీలోగా తమ వివరాలను నమోదు చేసుకోవాలని, పోలింగ్ కేంద్రానికి రాలేని 85 సంవత్సరాల వయోవృద్ధులు, దివ్యాంగులకు హెూం ఓటింగ్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకుని అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు వివిధ ప్రచార పద్ధతుల ద్వారా ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, పోలింగ్ రోజున ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే విధానాన్ని వివరించడం జరుగుతుందని తెలిపారు. ఓటు హక్కు వినియోగించుకున్న వారు తమ కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులను ఓటు వేసేలా ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# నేడే ఈదుల్ ఫితర్

## - ప్రత్యేక ప్రార్థనల కోసం ముస్తాబైన ఈద్గా మైదానాలు

**ఆదిలాబాద్ ఏప్రిల్ 10 సూర్య మేజర్ న్యూస్**



ముస్లింలు రంజాన్ మాసం కఠోర ఉపవాస దీక్షల అనంతరం గురువారం భక్తి శ్రద్ధలతో ఈదుల్ ఫితర్ పండుగ జరుపుకుంటారు. అందుకు ఈద్గా కమిటీ నిర్వాహకులు, ప్రత్యేక ప్రార్థనల కోసం ఈద్గా మైదానాలను శుభ్రం చేసి ముస్తాబు చేశారు. ఈద్గా మైదానాల వద్ద టెంట్, తాగు నీరు, తదితర సౌకర్యాలను, ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రధానమైన ఈద్గా మైదానంలో ఉదయం 7.30 గంటలకు ప్రత్యేక ప్రార్థనల నిర్వహించబడునని కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈదుల్ ఫితర్ పండుగను, ముస్లీం భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. ప్రార్థనల అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటు పండుగ శుభాంక్షలు తెలుపుకుంటారు. తీపి వంటలతో ఒకరినొకరు విందుకు ఆహ్వానిస్తారు. పండుగ రోజు ప్రత్యేకంగా ముస్లింలు ఎక్కువగా ధాన ధర్మాలను చేస్తుంటారు.

# రైతులను మభ్య పెడుతున్న ఎస్సీ కార్పొరేషన్ ఈడీ

**నేరడిగొండ ఏప్రిల్ 10,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని రైతులు గత సంవత్సరం నుండి ఎస్సీ కార్పొరేషన్‌లో బోరు బావి కరెంటు సప్లై తోటకు కంచె సంబంధించి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వద్ద అప్లికేషన్ పెట్టుకోగా నీటికి సంబంధించి బోర్ పాయింట్ సర్వే చేసి ఇప్పటికీ రెండో సంవత్సరం గడుస్తున్న ఎస్సీ కార్పొరేషన్ ఆఫీస్ నుండి ఎలాంటి స్పందన లేదని అన్నారు. గత సంవత్సరాల క్రిందట వేసిన బోర్లకు మోటార్స్ కూడా ఇవ్వడం లేదని అన్నారు. రైతులను మోసం చేస్తూ ఇదిగో వస్తుంది అదిగో వస్తుంది అంటూ మభ్య పెడుతున్నారు. అంతేకాకుండా ఎస్సీ కార్పొరేషన్ అదిలాబాద్ కు వెళితే అప్లికేషన్ ఫామ్స్ దొరకడం లేదు మిస్ అయ్యాయి అంటూ రైతులను ఇబ్బంది పెడున్నారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీని అడగగా లేదు మీ ఫైల్ హెడ్ ఆఫీస్ హైదరాబాద్‌కి పంపాము ఇంకొక మూడు నాలుగు రోజుల్లో వస్తాయి అంటూ సంవత్సర నర గడిపేశారు అని రైతులు వాపోయారు. గతంలో వేసినబోర్లకు మోటర్లు ఇవ్వకపోవడంతో వేసిన బోర్లలో మట్టి కూరుకుపోతుందని రైతులు భయపడుతున్నారు. గతసంవత్సరన్నర నుండి పంపిన అప్లికేషన్లకు ఎటువంటి స్పందన లేకపోవడంతొ రైతులు అయోమయంలో ఉన్నారు. రైతులను ఇలా ఇబ్బంది పెట్టడం సరికాదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు బోరు బావి కంచె రుణాలు మంజూరు చేయించి పూర్తిచేయాలని మండల రైతులు కోరుతున్నారు.



బోరు బావి కంచె రుణాలు మంజూరు చేయించి మండల రైతులను ఆదుకోవాలి: గాజుల శంకర్

# కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఎస్ఓ పై చర్యలు తీసుకోవాలి

## -విద్యార్థి నాయకులు.

**మంచిర్యాల టౌన్,ఏప్రిల్ 10, సూర్య మేజర్ న్యూస్ :**



మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం కేజీబీవీ ఎస్ఓ ని సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం కోరగా సమాచారం ఆలస్యంగా అసంతృప్తిగా ఇవ్వడమే కాకుండా సమాచారం ఇవ్వడం కోసం నేరుగా డీఈఓ కార్యాలయంలో 1200 రూపాయలు అందజేస్తే సమాచారం అందజేస్తాను విద్యార్థి నాయకుడు ప్రవీణ్ కుమార్ కు వ్రాతపూర్వకంగా తెలిపారు. కావున సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యంగా వ్యవహరించడం కాకుండా సమాచారం పై అవగాహన లేకుండా సమాచారం ఎన్ని పేజీలు ఇస్తారో తెలియజేయలేదు లేదా ఏ పేరున డిడి తీయాలో తెలియజేయలేదు నేరుగా డీఈఓ కార్యాలయంలో 1200 రూపాయలు అందజేస్తే సమాధానం అందజేస్తాను అని వ్రాతపూర్వకంగా తెలపడం అవగాహన లేకపోవడమే అని తక్షణమే ఆ యొక్క ఎస్ఓ కు సమాచార హక్కు చట్టం పై అవగాహన కల్పించి వారి పై చట్టరీత్య చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.

# బీజేపీ పార్టీ మండల కార్యవర్గం ఎన్నిక

**పెంబి,ఏప్రిల్ 10,సూర్య మేజర్ న్యూస్:**

బీజేపీ పార్టీ పెంబి మండల నూతన కార్యవర్గంను బుధవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు ఐదు వెంకటేష్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఓబిసి మండల అధ్యక్షులుగా పర్వతాల లక్ష్మి నారాయణ,కిసాన్ మోర్చా అధ్యక్షులుగా పుప్పాల రవి, ఎస్టీ మోర్చా అధ్యక్షులుగా ప్రకాష్, ఎస్సి మోర్చా అధ్యక్షుడుగా బాపూరావు, బీజేవైఎం అధ్యక్షులుగా రాము , సోషల్ మీడియా కన్వీనర్ భూక్యా శ్రీనివాస్, కో కన్వీనర్ సురేష్ ఉపాధ్యక్షులుగా పాండు రంగా, వెంకటి, మహేష్, గణేష్, ప్రధాన కార్యదర్శులుగా నాగరాజు, టికజీ, ప్రకాష్, సుదర్శన్, జాయింట్ సెక్రటరీ రాజా బాబు,జనార్దన్, శేఖర్ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమం లో నర్సయ్య,గోపాల్,రాజబాబు, రవి, ప్రకాష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# రైస్ మిల్లులు సి.ఎం.ఆర్. ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్





**మంచిర్యాల,ఏప్రిల్10,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో రైస్ మిల్లులకు నిర్దేశించిన సి.ఎం.ఆర్. లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని భారత ఆహార సంస్థ గోదామును జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ గోపాల్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సి.ఎం.ఆర్. ప్రక్రియలో భాగంగా రా రైస్ మిల్లులు ప్రతి రోజు 1 ఎ.సి.కె., బాయిల్డ్ రైస్ మిల్లులు 2 ఎ.సి.కె. పూర్తి చేసేలా చర్యలు తీసుకొని లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మంచిర్యాలలో ఎఫ్.సి.ఐ. గోదాము స్థలం కేటాయించకపోవడంతో బియ్యం దిగుమతిలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని రైస్ మిల్లర్లు జిల్లా కలెక్టర్కు దృష్టికి తీసుకురావడంతో కరీంనగర్ డివిజనల్ మేనేజర్తో మాట్లాడి వాగన్ మూమెంట్ త్వరితగతిన చేపట్టి జిల్లాలోని మిల్లర్లు సి.ఎం.ఆర్. బియ్యం దిగుమతి పెరిగే విధంగా ఎఫ్.సి.ఐ.లో స్థలం కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ను ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి నిబంధనల మేరకు నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ ధాన్యాన్ని ట్యాగింగ్ కలిగిన రైస్మిల్లులకు వాటి సామర్థ్యానికి అనుగుణంగా తరలించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రైస్ మిల్లర్లు తమకు కేటాయించిన లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేసే విధంగా అధికారుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి" కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

### రెండు నెలల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి - వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మేదరి దేవవరం డిమాండ్



**లక్షెట్టిపేట,సూర్య మేజర్ న్యూస్**

మండుటెండల్లో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని, పెండింగ్ లో ఉన్న రెండు నెలల బిల్లులను వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మేదరి దేవవరం డిమాండ్ చేశారు. బుధవారం అయన మండలంలోని దౌడేపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. అనంతరం కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఉపాధి కూలీలకు పని చేసే ప్రదేశంలో కనీస సౌకర్యాలయిన త్రాగునీరు, మెడికల్ కిట్టు, టెంట్ లేవన్నారు. పెండింగ్‌లో ఉన్న గత రెండు నెలల బిల్లులు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు కేతిరెడ్డి రమణారెడ్డి, నాయకులు దుర్గం దేవన్న, ఆకుల రామన్న, తదితరులు పాల్గొన్నారు.

# జైళ్లను ఉన్నతీకరించి, విస్తరించేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు

### - జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం. వి. రమేష్

**ఆసిఫాబాద్ ప్రతినిధి 10 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**



సుప్రీం కోర్టు సూచనల మేరకు జిల్లాలలో ప్రస్తుతం ఉన్న జైళ్లను ఉన్నతీకరించి, విస్తరించేందుకు తీసుకోవలసిన చర్యలపై కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం. వి. రమేష్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలో కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మాట్లాడుతూ జిల్లాలలో ఉన్న జైళ్లను విస్తరించడం, తదనుగుణంగా కావలసిన భూమి అవసరాన్ని చూసేందుకు కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా కేంద్రంలో ఉన్న ప్రత్యేక ఉపకారాగారం విస్తరించి ఉన్న స్థలం, విచారణలో ఉన్న ఖైదీలకు కావలసిన సౌకర్యాలు, జైలు సామర్థ్యం, ఉన్నతీకరణలో భాగంగా జైలు యొక్క ఎస్. ఓ. పి. ప్రకారం కల్పించవలసిన సౌకర్యాలు, ఖైదీలకు కావలసిన వైద్య సేవలు, అందిస్తున్న చికిత్స, ములాఖత్ తదితర అంశాలతో పాటు విచారణలో ఉన్న ఖైదీలకు వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యం కల్పించడం గురించి చర్చించడం జరిగిందని తెలిపారు. ఈ కమిటీలో చైర్మన్ గా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, సభ్యులుగా డిస్టిక్ మాజిస్ట్రేట్ (అడ్మినిస్ట్రేటివ్ హెడ్ ఆఫ్ ది డిస్టిక్ ఆఫ్ ది డిస్టిక్ ఆన్ ఎగ్జిక్యూటివ్ సైడ్ ఇంచార్జ్), సీనియర్ సూపరింటెండెంట్ / సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, కన్వీనర్ గా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సభ్యులుగా జిల్లాలో అనుభవం కలిగిన మహిళా న్యాయ అధికారి, జైలు సూపరింటెండెంట్ / జిల్లా సబ్ జైల్ అధికారి, మహిళా జైల్ సూపరింటెండెంట్ / మహిళా బరాక్స్ లు వ్యవహరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ జె. అనంతలక్ష్మి, జిల్లా రెవెన్యూ అధికారి వి. లోకేశ్వర్ రావు, అదనపు ఎస్. పి. సదయ్య, ప్రత్యేక ఉపకారాగారం సూపరింటెండెంట్ ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలలో వసతుల కల్పనపై యాప్ ద్వారా పర్యవేక్షణ

### - జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 10 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

లోక్ సభ ఎన్నికలు-2024 ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లాలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలలో కల్పిస్తున్న సదుపాయాలపై యాప్ ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఎస్. పి. సురేష్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, డి. ఎస్. పి. సదయ్య, ఆసిఫాబాద్ తహసిల్దార్ శ్రీనివాస్ రావు దేశపాండే లతో కలిసి పోలింగ్ కేంద్రాలలో త్రాగునీరు, మూత్రశాలలు, ఇతర



వసతుల కల్పనపై రూపొందించిన బి.ఎల్.ఓ. యాప్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా జిల్లాలో



001-సిర్పూర్ లో 320 పోలింగ్ కేంద్రాలు, 005-ఆసిఫాబాద్ లో 356 పోలింగ్ కేంద్రాలు ఉండగా సహాయక పోలింగ్ కేంద్రాలతో మొత్తంగా 676 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంప్, త్రాగునీరు, షామియాన, మూత్రశాలలు, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు, ఎన్నికల సిబ్బందికి, రాజకీయ పార్టీలచే నియమింపబడిన బూత్ స్థాయి ఏజెంట్లకు అవసరమైన ఫర్నిచర్ సమకూర్చడంతో పాటు పోలింగ్ కేంద్రానికి రహదారి / అంతర్గత రహదారుల ఏర్పాట్లపై పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. తహసిల్దార్లు, సెక్టార్ అధికారులు, సూపర్ వైజర్లు, బూత్ స్థాయి అధికారులు తమ



పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. వేసవి దృష్ట్యా అధిక ఉష్ణోగ్రత ఉన్నందున ఓ. ఆర్. ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, దివ్యాంగ ఓటర్లను తరలించేందుకు వీల్ చైర్లు ఉంచాలని తెలిపారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి దృష్ట్యా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి 10 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

వేసవికాలం దృష్ట్యా వడదెబ్బ నియంత్రణ కొరకు తీసుకోవలసిన చర్యలు, వడదెబ్బ బాధితులు పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు



బుధవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం అడ గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, రిజిస్టర్లు, ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధిక ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉంటుందని, ఈ క్రమంలో తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వైద్యులు, సిబ్బంది సమయపాలన ఖచ్చితంగా పాటించాలని, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు, మందులు అందుబాటులో ఉంచుకోవాలని, ఆసుపత్రికి వచ్చే రోగులతో స్నేహపూర్వకంగా ప్రవర్తిస్తూ ఎటువంటి ఇబ్బంది రాకుండా చూసుకోవాలని తెలిపారు. ఆసుపత్రి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, జూన్ మాసాంతం వరకు జాగ్రత్తగా ఉండాలని, ఎండలు అధికంగా ఉన్నందున వడదెబ్బకు గురికాకుండా ఉష్ణోగ్రత తక్కువగా ఉన్న సమయంలో పనులు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రసవాల విషయంలో వైద్యులు, వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఆరోగ్య కార్యకర్తలు తమ పరిధిలో వడదెబ్బ, ఎండల వల్ల అస్వస్థతకు గురయిన రోగుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కలిగి ఉండటంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం ఆసుపత్రిలోని చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని, సేవలలో ఏమైనా ఇబ్బంది ఉంటే వైద్యాధికారులకు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఆరు గ్యారెంటీ పథకాలను పకడ్బందీగా అమలుపరుస్తున్నాం

### - బూరుగుడాలో ఎంపీ అభ్యర్థి ఇంటింటా ప్రచారం

**ఆసిఫాబాద్ ప్రతినిధి 10 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

అసెంబ్లీ ఎన్నికల ముందు మేనిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలను రాష్ట్రంలో పకడ్బందీగా అమలు పరుస్తున్నామని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ అన్నారు, బుధవారం మండలంలోని బూరుగూడ గ్రామంలో డిసిసి అధ్యక్షులు కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావు తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు, ముందుగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఎంపీ అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ



అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీ పథకాలను పకడ్బందీగా అమలు పరుస్తున్నామన్నారు ,అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు, పదిలక్షల ఆరోగ్య బీమా, ఉచిత విద్యుత్,500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారని గుర్తు చేశారు, పార్లమెంట్ ఎన్నికల అనంతరం రైతులకు రెండు లక్షల



రుణమాఫీ ,అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తామని తెలిపారు, రాష్ట్రంలో దేశంలో ఒకే పార్టీ అధికారంలో ఉంటే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు, రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు వీరి వెంట మాజీ ఎంపీపీ బాలేష్ గౌడ్ ,పార్టీ మండల అధ్యక్షుడు చరణ్, మాజీ ఎంపీటీసీ మెకార్తి శ్రీనివాస్, మాజి సర్పంచ్ మేకర్తి కాశయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజుల గురుమూర్తి,మేకర్థి అరుణ్ ,నాగేష్ ,గాజుల లింగం మూర్తి,మరిషెట్టి కృష్ణమూర్తి ,సలాం,ఆసిఫ్,తదితరులు ఉన్నారు

## మంచిర్యాల ప్రిన్సిపల్ జిల్లా జడ్జ్ బోయ శ్రీనివాస్‌ను మర్యాద పూర్వకగా కలిసిన లక్సట్టిపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు.



**మంచిర్యాల టౌన్, ఏప్రిల్ 10, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా కేంద్రం లోని స్థానిక జిల్లా న్యాయ స్థానంలో బుధవారం మంచిర్యాల ప్రిన్సిపల్ జిల్లా జడ్జ్ బోయ శ్రీనివాస్‌ని లక్షెట్టిపేట కోర్ట్ బార్ అసోసియేషన్ ఎన్నికలలో గెలుపొందిన అధ్యక్షులు గడిగోపూల కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులు గాండ్ల సత్యనారాయణ మర్యాద పూర్వకంగా కలిసరు.బార్ అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్ కుమార్ జిల్లా జడ్జి తో లక్సట్టిపేట్ న్యాయస్థానం బార్ పలు విషయాల పై చర్చించారు. అలాగే లక్షెట్టిపేట్ కోర్ట్ శతాబ్ది ఉత్సవాలు పై చర్చించారు.ఈ కార్యక్రమం లో సీనియర్ న్యాయవాది ఈ రాజేశ్వరరావు,స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సత్యనారాయణ,కమిటీ మెంబర్స్ కొమ్మిరెడ్డి సత్తన్న,రెడ్డి మల్ల ప్రకాశం,వేల్పుల,సత్యం,శివశంకర్,రవి రాజ్ గణేష్ వినీత,కొట్టే నటేశ్వర్ న్యాయవాదులు, తదితరులు పాలుగోన్నారు.

## గ్రోమోర్ షాపు లో భీమా సౌకర్యం



**కడెం,ఏప్రిల్ 10, సూర్య మేజర్ న్యూస్ :**

మండల కేంద్రంలోని గ్రోమోర్ ఫర్టిలైజర్ దుకాణాన్ని నూతన బిల్డింగ్ లో బుధవారం స్థానిక రైతులతో కలిసి గ్రోమోర్ ఏరియా మేనేజర్ నందూరి భాను ప్రకాష్ ప్రారంభించారు. గత పది ఏళ్లుగా ఈ ప్రాంత రైతులకు గ్రోమోర్ ద్వారా సేవలందిస్తున్నామని, రైతులకు మరింత చేరువయ్యేలా గ్రోమోర్ షాప్ ను బస్టాండ్ ప్రాంతంలోకి మార్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఎరువులు, పురుగు మందులతో, పాటు గ్రోమోర్ ద్వారా రైతులకు బీమా సౌకర్యం కల్పిస్తున్నామన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ అలెగ్జాండర్, జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు జీవన్ రెడ్డి, తిరుపతిరెడ్డి, సతీష్ రెడ్డి, సంతోష్ రెడ్డి, రాజేశ్వర్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## ఉరివేసుకుని ఇంట్లో వివాహిత ఆత్మహత్య

**కడెం,ఏప్రిల్ 10, సూర్య మేజర్ న్యూస్ :**



బొడ్డుపెల్లి రమ్య(ఫైల్‌ఫోటో)

నిర్మల్ జిల్లా కడెం మండలంలోని కన్నాపూర్ గ్రామానికి చెందిన బొడ్డుపెల్లి రమ్య 26 సంవత్సరాల వయసు గల వివాహిత తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కన్నాపూర్ గ్రామానికి చెందిన రమ్య బుధవారం మధ్యానం మూడు గంటల ప్రాంతంలో ఆమె ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంట్లో దూలానికి చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన కుటుంబీకులు వచ్చి చూసేసరికి అప్పటికే రమ్య మృతి చెందారని తెలిపారు. మృతురాలి భర్త బొంబాయిలో పనిచేస్తుండగా మృతురాలి తల్లి పద్మ రమ్య మృతి పట్ల అనుమానాలు ఉన్నాయని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కడెం పోలీసులు పేర్కొన్నారు.

## గురునాథం మల్ల గౌడ్ భార్య ప్రథమ వర్ధంతికి హాజరైన నాతరి స్వామి

**నెన్నెల ఏప్రిల్ 10 సూర్య మేజర్ న్యూస్**



నెన్నెల మండలం మైలారం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గురునాథం మల్ల గౌడ్ భార్య గురునాథం తనుజ ప్రథమ వర్ధంతికి హాజరై నివాళు లర్పించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బెల్లంపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రామచందర్, కాంగ్రెస్ రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి,నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గట్టు మల్లేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవి పంతులు, ప్రమోద్ గౌడ్, జనగామ తిరుపతి మాజీ సర్పంచ్, దుర్గం రవి, సింగర్ తిరుపతి, శ్రీనివాస్ గౌడ్, మాజీ వార్డ్ మెంబర్ రమేష్, చంద్ర మొగిలి, మెండ రాగులయ్య, ఉయ్యాల లింగయ్య సింగిల్ విండో డైరెక్టర్, మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎండాకాలం నేపథ్యంలో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలి

### - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి

మొదటి పేజీ తరువాయి

ఎండలు అధికంగా ఉన్నందున ప్రజలకు వడదెబ్బలపై విస్తృత అవగాహన కపించాలని అధికారులను ఆదేశించారు. ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని తెలిపారు. వడదెబ్బ



కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వడదెబ్బ తగిలితే తీసుకోవాల్సిన చర్యలపై వైద్యశాఖ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశాలలో కూలీలకు ఓ.అర్.ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయాలన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ ఆశీష్ సాంగ్వన్, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, డీ.ఆర్.డీ.వో విజయలక్ష్మి, డీ.ఏం.హెచ్.వో ధనరాజ్, డీ.ఈ.వో రవీందర్ రెడ్డి, మిషన్ భగీరథ ఏ.ఈ సందీప్, డీ.ఎస్.వో నందిత, డీ. ఎం సివిల్ సప్లై శ్రీకళ, మున్సిపల్ కమిషనర్ రాజు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భైంసాలో సందడి చేసిన జబర్దస్త్ షో నటుడు



**భైంసా,ఏప్రిల్ 10,సూర్య మేజర్ న్యూస్**

ప్రముఖ ఈటీవీ జబర్దస్త్ షో నటుడు జితేందర్ భైంసా పట్టణంలోని ఒక ప్రైవేటు కోచింగ్ సెంటర్ లో సందడి చేశారు.నటుడు జితేందర్ నిర్మల్ జిల్లా దిలావర్పూర్ మండల కేంద్రానికి చెందినవారు. ఈ సందర్భంగా ఆయనను భైంసా పిఏసిఏస్ డైరెక్టర్ చాకేటి లస్మన్న, ఆనందిత ఫౌండేషన్ చైర్మన్ వాడేకార్ లక్ష్మణ్, తదితరులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

## బిజెపి ఎస్టి మోర్చా అధ్యక్షులకు ఘనంగా సన్మానం

**కుబీర్,ఏప్రిల్ 10,సూర్య మేజర్ న్యూస్**

గిరిజన రాష్ట్ర మోర్చా అధ్యక్షులు కళ్యాణ్ నాయక్, ముధోల్ అసెంబ్లీ ఎస్టి మోర్చా అధ్యక్షులుగా నియమితులైన గిరిజన నాయకులు గులాబ్ నాయక్ ను కుబీర్ మండల బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కుబీర్ బిజెపి నాయకులు ప్యాట లక్ష్మణ్,మాజి ఎంపిటిసి మ్యాకల నర్సప్ప,కనకయ్య,సోషల్ జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కుబీర్ మండల చైర్మన్ సాప పందరి,ప్రముఖ వ్యాపారవేత్తలు రేడిశెట్టి బాలాజీ,రేడిశెట్టి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికలలో పోలింగ్ శాతాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు

### - జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల,ఫిబ్రవరి10, సూర్య మేజర్ న్యూస్:**



లోక సభ ఎన్నికలలో పోలింగ్ శాతాన్ని పెంపొందించేందుకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14వ తేదీ వరకు ప్రజాస్వామ్యంలో ఓటు ఆవశ్యకతపై వివరించడం, దివ్యాంగులు, వయోవృద్ధుల సంఘాల ప్రతినిధులతో హెూమ్ ఓటింగ్, పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాల కల్పనపై సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 21వ తేదీ వరకు గేటెడ్ కమ్యూనిటీలు, ఆర్.డబ్ల్యు. ఎ.ల ప్రతినిధులతో ఓటింగ్పై అవగాహన కల్పించే అంశాలపై కార్యక్రమాలు నిర్వహించడం, 22 నుండి 28వ తేదీ వరకు సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ద్వారా ఎన్నికల భాగస్వామ్యంపై అవగాహన కార్యక్రమాలు, స్వయం సహాయ సంఘాలు, జిల్లా సమాఖ్య, మండల సమాఖ్యల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలతో పాటు పారిశ్రామిక ప్రాంతాలు, ఇత కార్యాలయాలలో సంఘ సమావేశాలు నిర్వహించి ఓటింగ్ శాతాన్ని పెంచే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 29 నుండి మే 5వ తేదీ వరకు వాక్ టు పోలింగ్ స్టేషన్, 5కె రన్ కార్యక్రమాల ద్వారా బూత్ అవగాహన బృందాలతో పోలింగ్ శాతాన్ని మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు మే 6వ తేదీ నుండి 12వ తేదీ వరకు ఎన్.ఎస్.ఎస్./ఎన్.సి.సి./భారత్ స్కౌట్స్ & గైడ్స్లో విద్యార్థులతో, వాట్సాప్ గ్రూపుల ద్వారా చాంబర్ ఆఫ్ కామర్స్తో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. లోక్సభ ఎన్నికలను జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించేందుకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పూర్తి స్థాయి చర్యలు చేపట్టడం జరిగిందని, ఇదే క్రమంలో ఎన్నికలలో పోలింగ్ శాతాన్ని పెంపొందించేలా జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయి ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలోని 18 సం.ల వయస్సు నిండి ఓటరు జాబితాలో వివరాలు కలిగిన ప్రతి ఒక్కరు మే 13వ తేదీన జరుగనున్న పోలింగ్లో పాల్గొని తమ ఓటు హక్కు ఖచ్చితంగా వినియోగించుకోవాలని తెలిపారు.

### పుట్టినరోజులు పురస్కరించుకొని

## అనాధలకు దుస్తుల పంపిణీ

**లోకేశ్వరం,ఏప్రిల్ 10,సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండలం ధర్మోరా గ్రామానికి చెందిన మా అమ్మానాన్న ఫౌండేషన్ చైర్మన్ ఎం.ఆంజనేయులు తన పుట్టినరోజును పురస్కరించుకొని నిర్మల్ జిల్లా సిర్గాపూర్ గ్రామం వద్ద రోడ్డుపై ఉన్న యాచకులకు,35 మంది నిరుపేదలకు దుస్తులు,చీరలను పంపిణీ చేశారు. అంతేకాకుండా నిర్మల్ జిల్లా ఘాట్స్ పైన ఉన్న కోతుల ఆకలిని తీర్చడం కోసం అరటిపండ్లను ఏర్పాటు చేసి, వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని వాటి దాహాన్ని తీర్చడం కొరకు నీటి తొట్టెలలో నీటిని నింపి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ రకంగా తన ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఎం.ఆంజనేయుల నిర్మల్ జిల్లా ప్రజలు అభినందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో సామాజిక సేవకులు కౌటిక శ్రీనివాస్, జక్కుల వెంకటేష్ పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వ కొలువు సాధించిన మోడల్ పాఠశాల పూర్వ విద్యార్థి




**మందమర్రి టౌన్,ఏప్రిల్ 10. సూర్య మేజర్ న్యూస్,**

కష్టపడి చదివితే సాధించలేనిది ఏదీ లేదని, చదువుకోవాలనే సంకల్పం నీలో ఉన్నట్లయితే ఏదైనా సాధించవచ్చని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల పూర్వ విద్యార్థి అజ్మీరా అన్వేష్ కేంద్ర ప్రభుత్వ కొలువు సాధించి నిరూపించాడు. మందమర్రి పట్టణ ప్రభుత్వ ఆదర్శ(మోడల్)పాఠశాల లో పదో తరగతి చదువుకున్న అజ్మీరా అన్వేష్ ఏప్రిల్ 5న విడుదలైన స్టాఫ్ సెలక్షన్ కమిషన్(ఎస్ఎస్సి) ఫలితాలలో ఆలిండియా స్థాయిలో 1475వ ర్యాంక్ సాదించి సిఐఎస్ఎఫ్ విభాగంలో సబ్ ఇన్స్పెక్టర్ గా కేంద్ర ప్రభుత్వ కొలువుకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో నిర్వహించిన అభినందన సభలో పాఠశాల ప్రిన్సిపాల్ జయకృష్ణారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం అన్వేష్ కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జయకృష్ణా రెడ్డి మాట్లాడుతూ అన్వేష్ మందమర్రి మోడల్ పాఠశాలలో పదవ తరగతి వరకు విద్యను అభ్యసించాడని, అతని తండ్రి శంకర్ ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్న జీవితాన్ని వెళ్లదీస్తున్నాడని, పేద కుటుంబం నుండి వచ్చిన అన్వేష్ పట్టుదలతో చదివి, లక్షల మంది పోటీలో ఉన్న అవేవీ ఇతని విజయాన్ని ఆపలేదని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించి, మోడల్ స్కూల్లో చదివే విద్యార్థులకు ఆదర్శంగా నిలిచాడని, ఇతన్ని స్ఫూర్తిగా తీసుకోనీ శ్రద్ధగా చదవాలని విద్యార్థులకు ప్రిన్సిపాల్ సూచించారు.

### ఎస్ఆర్పి వన్ మైన్‌లో ఐ ఎన్ టి యు సి సభ్యత్వం డ్రైవ్ ప్రోగ్రామ్

**శ్రీరాంపూర్, ఏప్రిల్ 10, సూర్య మేజర్ న్యూస్:**

ఐ ఎన్ టి యు సి సభ్యత్వం డ్రైవ్ ప్రోగ్రామ్ ను బుధవారం ఎస్ఆర్పి వన్ మైన్‌లో ప్రారంభించిన వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర కమిటీ, బి జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు ఐ ఎన్ టి యు సి సభ్యత్వం డ్రైవ్ ప్రోగ్రామ్ ను చేయడం జరుగుతుందని అన్నారు. ఈ దేశంలో కార్మిక వర్గం కోసం అనేక పోరాటాలు చేసి ఎన్నో హక్కులను సాధించి పెట్టిన ఘన చరిత్ర కలిగిన ఏకైక కార్మిక సంఘం ఐ ఎన్ టి యు సి మాత్రమే అని, నేడు దేశంలో అత్యధిక సభ్యత్వం కలిగిన అతిపెద్ద కార్మిక సంఘం ఐ ఎన్ టి ఎస్ సి మాత్రమే అన్నారు. సింగరేణిలో కూడా కార్మికుల హక్కుల కోసం శ్రేయస్సు కోసం సౌకర్యాల కోసం బి జనక్ ప్రసాద్ నాయకత్వం లో పోరాటాలు కొనసాగిస్తూనే యాజమాన్యంతో ప్రభుత్వంతో సంప్రదింపులు చేస్తూ అనేక హక్కులు సాధించి పెట్టినటువంటి చరిత్ర కలిగిన కార్మిక సంఘం. కాబట్టి ప్రతి మైన్ ప్రతి డిపార్ట్ మెంట్ లో స్వచ్ఛందంగా ఐ ఎన్ టి యు సి సభ్యత్వం స్వీకరించి మీ దగ్గర ఉన్న ఇతర కార్మికులను కూడా సభ్యత్వం చేపించగలరని నాయకులను కార్యకర్తలను కార్మికులను వారు కోరారు సింగరేణి వ్యాప్తంగా ఐ ఎన్ టి యు సి నిర్వహిస్తున్న సభ్యత్వం డ్రైవ్ ప్రోగ్రాంలో శ్రీరాంపూర్ డివిజన్ ని అగ్రస్థానంలో నిలబెట్టి చరిత్ర సృష్టించాలని ఈ సందర్భంగా వారు కార్మికులను మరోసారి కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎన్ టి యు సి జాతీయ సమితి సభ్యులు సిహెచ్ భీమ్ రావు, కేంద్ర కమిటీ నాయకులు గరిగే స్వామి, కళవేన శ్యామ్, ఫిట్ సెక్రెటరీ రావుల అనిల్, పెట్టం శ్రీనివాస్, ఏరియా కార్యదర్శి ఎం వెంకటేష్, సహాయ కార్యదర్శి కే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రణాళికబద్ధంగా నిరంతర త్రాగునీటి సరఫరాకు చర్యలు చేపట్టాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి







**మంచిర్యాల బ్యూరో,ఏప్రిల్10, సూర్య మేజర్ న్యూస్ :** వేసవి అయినందున త్రాగునీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా ప్రణాళికబద్ధంగా నిరంతరాయంగా త్రాగునీటి సరఫరాకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ఇతర శాఖల కార్యదర్శులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా స్థాయి అధికారులతో త్రాగునీటి ప్రణాళిక, వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు, పాఠశాలల మరమ్మత్తులు, వడదెబ్బల నియంత్రణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రజలకు నిరంతర త్రాగునీటి సరఫరా కొరకు మండల, గ్రామ, వార్డు స్థాయిలలో ప్రత్యేక అధికారులను నియమించి, అవసరమైన కార్యాచరణ రూపొందించాలని, చేతిపంపులు, బోర్వెల్ మరమ్మత్తులను వెంటనే చేపట్టాలని తెలిపారు. బోర్వెల్లు, నల్లా కనెక్షన్ల ద్వారా త్రాగునీరు సరఫరా చేయలేని ప్రాంతాలకు ప్రత్యామ్నాయ పద్ధతిలో వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని, ఈ క్రమంలో నీటి సరఫరా లేని ప్రాంతాలను గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి ఇంటికి ప్రతి రోజు త్రాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. త్రాగునీటి సమస్యల పరిష్కారం కొరకు మున్సిపాలిటీలలో కంట్రోల్ రూమ్, ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ లను ఏర్పాటు చేసి, సంబంధిత నంబర్లను ప్రజలకు తెలిసే విధంగా విస్తృత ప్రచారం చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు సంక్షేమంలో మండలానికి 1 చొప్పున కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 7 వేల 149 కేంద్రాలు ప్రారంభించాల్సి ఉండగా 6 వేల 678 ప్రారంభించడం జరిగిందని, రైతులు మధ్య దళారీలను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర పొందేలా అవగాహన కల్పించాలని తెలిపారు. పొరుగు రాష్ట్రాల నుండి ధాన్యం రాకుండా చెకోపోస్టుల వద్ద పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, రైతుల నుండి నిబంధనల మేరకు నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాగింగ్ కలిగిన రైస్ మిల్లులకు వాటి సామర్థ్యానికి అనుగుణంగా తరలించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. సి.ఎం. ఆర్. ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని, అలసత్వం, నిర్లక్ష్యం వహించిన అధికారులు, సంబంధిత రైస్ మిల్లులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారం కొరకు సమర్పించిన ప్రతిపాదనలను ఇంజనీరింగ్ విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక అందించాలని, కార్యాచరణ అమలు చేసేందుకు సంబంధిత అధికారులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో పాఠశాలల మరమ్మత్తు పనులు చేపట్టాలని, మూత్రశాలలు, ఇతర అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని, పనుల పురోగతి ఫోటోలను పోర్టల్లో నమోదు చేయాలని తెలిపారు. వేసవికాలం అయినందున వడగాలులతో ప్రజలు వడదెబ్బకు గురి కాకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. వేసవి ఉష్ణోగ్రతల దృష్ట్యా తీసుకోవలసిన ముందు జాగ్రత్తలు, వడదెబ్బకు గురైన వారు పాటించవలసిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, వడదెబ్బ బాధితులకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా చేపట్టే పనుల ప్రదేశాలలో ఉపాధి కూలీలకు నీడ, త్రాగునీరు, ఓ.ఆర్.ఎస్., మెడికల్ కిట్లు ఇతరత్రా సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. వడదెబ్బ సంబంధిత అంశాలపై ప్రతి రోజు నివేదిక సమర్పించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్లు వారి జిల్లాలో చేపడుతున్న చర్యలు, పర్యవేక్షణ తీరును ఈ సందర్భంగా అభినందించారు.

జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ వడదెబ్బ నియంత్రణ కొరకు వైద్య-ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి చేపట్టవలసిన కార్యక్రమాలపై అవగాహన కల్పించడం జరిగిందని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఆశా వర్కర్లకు శిక్షణ తరగతులు నిర్వహించి ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, మిషన్ భగీరథ అధికారుల సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మిషన్ భగీరథ పైప్ లైన్ల లీకేజీ, చేతి పంపుల మరమ్మతు చర్యలు చేపట్టడంతో పాటు నీటి కొరత ఉన్న ప్రాంతాలలో ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల ద్వారా త్రాగునీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. దినపత్రికలలో త్రాగునీటి సమస్యలపై వస్తున్న వార్తా కథనాల పై స్పందించి తక్షణమే పరిష్కార మార్గాల ద్వారా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల సౌకర్యార్థం నీడ, త్రాగునీరు, ఓ. ఆర్.ఎస్. సౌకర్యాల కల్పనతో పాటు గన్నీ సంచులు, టార్పాలిన్లను అందుబాటులో ఉంచడం జరుగుతుందని, సి. ఎం. ఆర్. ప్రక్రియపై ఎప్పటికప్పుడు రైస్ మిల్లర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా.జి.సి. సుబ్బారాయుడు, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యం, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ గోపాల్, మిషన్ భగీరథ అధికారులు, పంచాయతీరాజ్, రోడ్లు- భవనాలు, నీటి పారుదల శాఖ సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపల్ ఆధ్వర్యంలో

# రంజాన్ ఏర్పాట్ల పరిశీలన

**నిర్మల్ ఏప్రిల్ 10, సూర్య మేజర్ న్యూస్**

పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని నిర్మల్‌పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఈద్గా వద్ద అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు మున్సిపల్ కమిషనర్ రాజు తెలిపారు. బుధవారం పట్టణంలోని ఈద్గా ప్రార్థన స్థలంలో మున్సిపల్ సిబ్బంది చేపడుతున్న పనులను ఆయన పరిశీలించారు. ముస్లిం సోదరులకు ఇబ్బందులు తలెత్తకుండా పనులను వేగవంతం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఈద్గా ప్రాంతాన్ని బుధవారం మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ సందర్శించారు. పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. ఈద్గా ప్రాంతంలో నీటి సౌకర్యం, లైటింగ్, టెంట్లు, సానిటేషన్ తదితర సౌకర్యాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.



### రానున్న రోజుల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు చేపట్టాలి - వందశాతం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 10, సూర్య మేజర్ న్యూస్**




ఎండాకాలం నేపథ్యంలో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి అన్నారు. బుధవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లతో ఆమె తాగునీరు సమస్యల పరిష్కారం, వరి ధాన్యం కొనుగోలు, అమ్మ ఆదర్శ పాఠశాలలలో పనులు వంటి అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి సమస్యలు కలగకుండా అన్ని చర్యలు చేపట్టామని, రానున్న రోజుల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశించారు. సమస్యలు ఏర్పడితే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని అన్నారు. నీటి సమస్యలు పరిష్కరించేందుకు ఎమర్జెన్సీ బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు.జిల్లాల్లో వందశాతం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే అన్ని జిల్లాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని వసతులు కల్పించాలని సూచించారు. ఆకస్మికంగా వర్షాలు కురుస్తున్నందున ధాన్యం తడిసిపోకుండ ఉండేందుకు టార్పలిన్ కవర్లను రైతులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రైతులకు తగినన్ని గన్ని, టార్పాలిన్ లను అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. అమ్మా ఆదర్శ పాఠశాలలలో అత్యవసర పనులకు సంబంధించిన అంచనా వ్యయాలను సిద్ధం చేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. అన్ని బడుల్లో ఆదర్శ అమ్మ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేసి బ్యాంకు ఖాతాలను తెరవాలని ఆదేశించారు. అత్యవసర పనుల్లో భాగంగా బడుల్లో విద్యుత్ సౌకర్యాలు, మరుగుదొడ్డి సౌకర్యాలు, విద్యుత్ వంటి రకాల పనులు చేపట్టాలని సూచించారు. ఎండలు అధికంగా ఉన్నందున ప్రజలకు వడదెబ్బలపై విస్తృత అవగాహన కపించాలని అధికారులను ఆదేశించారు. ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని తెలిపారు. వడదెబ్బ కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వడదెబ్బ తగిలితే తీసుకోవాల్సిన చర్యలపై వైద్యశాఖ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశాలలో కూలీలకు ఓ.అర్.ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయాలన్నారు.ఈ సమావేశంలో కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, డీ.ఆర్.డీ.వో విజయలక్ష్మి, డీ.ఎం.హెచ్.వో ధనరాజ్, డీ.ఈ.వో రవీందర్ రెడ్డి, మిషన్ భగీరథ ఏ.ఈ సందీప్, డీ.ఎస్.వో నందిత, డీ. ఎం సివిల్ సప్లై శ్రీకళ, మున్సిపల్ కమిషనర్ రాజు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

**నిర్మల్ ఏప్రిల్ 10, సూర్య మేజర్ న్యూస్**

ఈనెల 14వ తారీఖున భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా ఘనంగా నిర్వహించాలని నిర్మల్ జిల్లా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ కుమార్ అన్నారు. ఎలక్షన్ కోడ్ పేరిట మహనీయుల జయంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు.

### ఉత్తమ ఉగాది పురస్కారం అందుకున్న వెంకట్

**నిర్మల్ ఏప్రిల్ 10, సూర్య మేజర్ న్యూస్**

శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పండగ సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని కావేరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ కవులకు పురస్కారాలు అందజేశారు. బుధవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని కావేరి గ్రంథాలయంలో డాక్టర్ అప్పల చక్రధారి ఆధ్వర్యంలో కవి యాత్ర జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్ పురస్కారం అందుకున్నారు. ఇందులో కవులు డాక్టర్ కృష్ణంరాజు, డాక్టర్ వేణుగోపాలకృష్ణ, దామెర రాములు తదితరులున్నారు.